# సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పర్యావరణ విధానం

సుస్థిరమైన అభివృద్ధి కోసం పర్యావరణ పరిరక్షణలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఒక ఆదర్శవంతమైన పాత్ర వహించుటకుగాను, కాలుష్యాన్ని నివారించడం / నియంత్రించడం, సమర్ధవంతమైన రీతిలో వ్యర్థ పదార్థాలను తొలగించడం లేదా శుద్ధి చేసి తిరిగి వినియోగించడం మరియు పర్యావరణ పరిరక్షణ నిర్వహణలో నిరంతర పురోగతి కోసం సంబంధిత సంస్థలు, వ్యక్తులకు అవగాహన కల్పించడం వంటి చర్యల ద్వారా తమ కార్యకలాపాలన్నింటిలో అత్యుత్తమమైన ప్రపంచ స్థాయి పద్ధతులను అమలు చేయుటకు కట్టుబడి ఉన్నది.

## కంపెనీ పర్యావరణ విధాన లక్ష్యాలు

1. పర్యావరణ సంబంధిత అంశాలను పరిగణలోనికి తీసుకుంటూ తదనుగుణంగా ప్రణాళికలన రూపొందించడం మరియు నిర్ణయాలు తీసుకోవడం.
2. ప్రభుత్వ నియంత్రణ సంస్థలచే జారీ చేయబడిన పర్యావరణ, అటవీ, కాలుష్య నియంత్రణ అనుమతులలో పేర్కొన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించడం.
3. పరిసర జనావాసాలలో కాలుష్యాన్ని నియంత్రించే విధంగా పర్యావరణ ప్రమాణాలన ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన చర్యలు చేపట్టడం.
4. పర్యావరణంపై కలుగు ప్రధాన ప్రభావాలను గుర్తించి, గనులు మరియు అనుబంధ కార్యకలాపాలలో తగిన పర్యావరణ యాజమాన్య పద్ధతులను రూపొందిచడం.
5. బొగ్గు త్రవ్వకాలతో పాటు త్రవ్వకం జరిపిన ప్రదేశాలను సమకాలికంగా పునరుద్ధరించడం.
6. వ్యర్థాలను తగ్గించడం మరియు సాధ్య మైనంతమేరకు వాటిని శుద్ధిచేసి తిరిగి వినియోగించడాన్ని ప్రోత్సహించడం.
7. నీరు, చమురు మరియు విద్యుత్తు వంటి వనరులను పొదుపుగా వినియోగించడం.
8. సంస్థ యొక్క సామాజిక బాధ్యతలో భాగంగా పరిసర గ్రామాల అభివృద్ధికి పాటుపడటం.
9. పర్యావరణ పరిరక్షణను ఉద్యోగులందరూ తమ వ్యక్తిగత బాధ్యతగా గుర్తించేలా సముచిత శిక్షణ ఇవ్వడం మరియు సమాచారాన్ని అందించటం, తద్వారా నిరంతర అభివృద్ధి కోసం సమిష్టిగా కృషిచేసే సాంప్రదాయాన్ని నెలకొల్పడం.